# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 30-06-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-06-30 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-07-01 | 2023-07-02 | 2023-07-03 | 2023-07-04 | 2023-07-05 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 3.0 | 6.0 | 8.0 | 15.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.5 | 35.2 | 34.8 | 31.6 | 33.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.3 | 24.6 | 24.2 | 24.7 | 23.9 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 72 | 70 | 68 | 74 | 77 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 48 | 50 | 53 | 51 | 56 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 8 | 10 | 8 | 9 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 250 | 250 | 250 | 250 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 5 | 4 | 4 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం రాగి, కొర్ర వంటి చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు కిలో విత్తనానికి 2 గ్రా. కర్బండిజమ్ (లేదా) 3 గ్రా. మాంకోజెబ్ తో కలిపి విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగ విత్తదలచిన రైతులు తప్పనిసరిగా రాక్సిల్ (టేబుకోనజోల్ + కార్బండిజెం) 1 గ్రా./కేజీ + ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. @ 1 మి.లీ./కేజీ విత్తనానికి చొ.న విత్తన శుద్ధి చేసి విత్తనాన్ని సిద్ధం

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టేబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • చదరపు మీటరుకు 33 మొక్కలు ఉండేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న లేక సజ్జ పంటలు విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు • ప్రస్తుతం వేరుపురుగు ఆశించే |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| | అవకాశం ఉన్నందున నివారణగా క్లోరిపైరిఫాస్ 6 మి.లీ. / కే.జి విత్తనానికి చొ.న. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. |
| వరి | • బోర్లు, బావులు క్రింద వరి ప్రధాన పొలంలో నాట్లు చేపడుతున్న రైతులు ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మి. చొప్పున కాలిబాటలు వదిలి నాట్లు నాటుకోవాలి. • సిఫారసు చేసిన ఎరువులు మూడవ వంతు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు మొత్తాన్ని చివర దమ్ములో వేయాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. |
| జొన్న (జోవర్ / గ్రేట్ మిల్లెట్) | • జొన్న, సజ్జ మరియు కొర్ర వంటి చిరు ధాన్యపు పంటలలో మొలక దశలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొప్పున లింగాకర్షక ఎరలను అమర్చుకోవాలి |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| మావిడి | ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో పిండి నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు మలథియాన్ 2 మీ.లీ. /లీ. + శాండోవిట్ 1 మీ.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. |